# జెఎన్‌యు విద్యార్థులపై ఫాశిస్టు ఏబివిపి చేసిన దాడిని తీవ్రంగా ఖండించండి

## - రివల్యూషనరీ స్టూడెంట్స్ యూత్ క్యాంపైన్ (ఆర్ఎస్‌వైసి) పిలుపు

**జెఎన్‌యులో** విద్యార్థి యూనియన్ ఎన్నికలను డిమాండ్ చేస్తూ, ఈ డిమాండ్‌పై ఆర్ఎస్ఎస్-జెఎన్‌యు పాలనా యంత్రాంగపు దుష్టకూటమికి వ్యతిరేకంగా పోరాడుతున్న జెఎన్‌యు విద్యార్థులపై ఫాశిస్టు గూండాలు దాడులు సాగించారు. 29-2-2024 రాత్రి జెఎన్‌యు విద్యార్థి యూనియన్ ఎన్నికల అంశంపై విద్యార్థులు జనరల్‌బాడీ సమావేశం జరుపుకుంటుండగా, ఏబివిపి గూండాలు ఈ దాడికి పాల్పడ్డారు. విద్యార్థులను కర్రలతో తీవ్రంగా బాదుతూ, పలువురు విద్యార్థులను తీవ్రంగా గాయపరిచారు. అనేకమంది విద్యార్థులు ఆసుపత్రులలో, అత్యవసర చికిత్సా విభాగాల్లో చేరారు. మిగిలిన అనేకమందితోపాటు ఆర్ఎస్‌వైసి కార్యకర్త కా॥శౌర్య తీవ్రంగా గాయాలపాలైంది.

జెఎన్‌యు విద్యార్థులపై సాగించిన ఈ ఫాశిస్టు దాడిని ఆర్ఎస్‌వైసి తీవ్రంగా ఖండిస్తోంది. విద్యార్థి యూనియన్‌ను ఏర్పరచుకోవటం, విద్యార్థుల ప్రాథమిక హక్కు. గతంలో కూడా ఎన్నికలు నిర్వహించాలనే విద్యార్థుల డిమాండ్‌ను ప్రక్కనుంచి, ఫాశిస్టు శక్తుల పనిముట్టుగా మారిన జెఎన్‌యు పాలనా యంత్రాంగం, ద్రోహపూరితంగా ఈ క్రమమంతటికి అడ్డు పడుతోంది. అలాగే ఏబివిపి గూండాలు కూడా విద్యార్థుల జనరల్‌బాడీ సమావేశాలను వరుసగా విచ్ఛిన్నం చేస్తున్నారు.

జెఎన్‌యులోని విద్యార్థుల యూనియన్‌కు ఎన్నికలు నిర్వహించాలనే విద్యార్థుల డిమాండ్‌ను ఆర్ఎస్‌వైసి మద్దతుగా నిలుస్తూనే, అన్ని కళాశాలలు, యూనివర్శిటీలలో విద్యార్థి యూనియన్‌లకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది.

విద్యాసంస్థల ప్రాంగణాలలో విద్యార్థుల ఏ రకపు అసమ్మతినైనా తొక్కిపట్టటానికి ఫాశిస్టు శక్తులు ప్రయత్నిస్తున్నాయి. (అదేవిధంగా దేశంలో శ్రామిక విభాగాలను కూడా) సిద్ధాంతపరమైన ఏవిధమైన వ్యతిరేకతను కూడా వారు సహించేందుకు సిద్ధంగా లేరు. అది జెఎన్‌యు, డియు లేదా ఏఎమ్‌యు, అలహాబాద్ యూనివర్శిటీ, జామియా మిల్లా జాదవ్‌పూర్ యూనివర్శిటీ మొదలైన వాటన్నింటిలోనూ ఇటీవలి కాలంలో అసమ్మతితోనున్న విద్యార్థులపై పదేపదే దుర్మార్గమైన దాడులకు పాల్పడుతూ వస్తున్నారు. విద్యారంగాన్ని వేగంగా ప్రైవేటీకరించేందుకు (ఇతర రంగాలతోపాటు) ఆతురతతోనున్న పెట్టుబడిదారీ వర్గానికి ఇవన్నీ అనివార్యంగా దోహదపడతాయి. అలాగే వీరంతా బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నవారే. విద్యార్థి సమూహాలపై ఫాశిస్టు, నయా ఉదారవాద కార్పొరేట్ దాడులను ఆర్ఎస్‌వైసి వ్యతిరేకిస్తూ ముందు పేర్కొన్న వానికి వ్యతిరేకంగా విప్లవ విద్యార్థి ఉద్యమ నిర్మాణం చేపట్టాలని; న్యాయమైన విద్యావ్యవస్థ, న్యాయమైన సమాజ వ్యవస్థ దిశగా పోరాటాన్ని ముందుకు సాగించాలని పిలుపునిస్తోంది. విద్యాసంస్థల్లో ఫాశిస్టుల దాడులను ప్రతిఘటించండి.

**1-3-24**

**రివల్యూషనరీ స్టూడెంట్స్ యూత్ క్యాంపైన్ (ఆర్ఎస్‌వైసి)లో ఏఐపిఎస్ఎఫ్, ఏఐఆర్ఎస్ఓ, బిఎస్ఎఫ్, కలెక్టివ్, డివైఎస్ఏ, ఐఎస్‌యు, పచ్చాస్, పిడిఎస్ఎఫ్, పిడిఎస్‌యు, పిడిఎస్ఓ, పిడివైఎఫ్, పిఎస్‌వైఏ సభ్య సంస్థలుగా వున్నాయి**